క్లుప్తంగా

ఓటుహక్కు వజ్రాయుధం



రామారెడ్డి : ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐఎస్ఆర్డీ) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివనగర్ మండలం, కుప్రియాల్ గ్రామ ఉపాధి హామీ కూలీలకు ఓటుహక్కుపై శనివారం అవగాహన కల్పించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్ఆర్డీ సిబ్బంది శివాజీ రావు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

బీడీ పెన్షన్ పెంచాలి

కామారెడ్డి అర్బన్ : ప్రావిడెంట్ ఫండ్ ఖాతా ఉండి రాజీనామా చేసిన బీడీకార్మికులకు ఇచ్చే పెన్షన్ను రూ. 10వేలకు పెంచాలని తెలంగాణ నూతన బీడీ కార్మికుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంది సత్యం డిమాండ్ చేశారు. శనివారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి టెలిఫోన్ బీడీ కంపెనీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో శివంది సత్యం మాట్లాడారు. జీవిత కాలంలో బీడీలు చుట్టిన కార్మికులు 50ఏళ్లలోనే రోగాలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వీరికి కేంద్ర కార్మిక శాఖ రూ. 1500 ఇవ్వడం అన్యాయమన్నారు. ప్రతి ఒక్క కార్మికుడికి ఇల్లు ఇవ్వాలని, ఇళ్లు లేని వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలన్నారు. ఆకు, తంబాకు సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు సిహెచ్.సిద్ధిరాములు, లత, సూజత తదితరులున్నారు.

సివిల్స్ ర్యాంకర్కు సన్మానం



రాజంపేట : ఆర్గొండ గ్రామం శ్రీ ఆంజనేయ మహిళా సంఘం సభ్యురాలు పద్మ సీతారాముల కుమారుడు రామిరెడ్డి రజనీకాంత్ ఐపీఎస్కు ఎంపికకావడంతో శనివారం గ్రామ సంఘం, మండల సమాఖ్య తరపున రజనీకాంత్ను సన్మానించారు. డీపీఎం రమేశ్బాబు మాట్లాడుతూ రజనీకాంత్ గెలుపు కోసం తల్లిదండ్రుల చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు పుష్పలత, లలిత, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్ సాయిలు తదితరులున్నారు.

కళాశాలలో లెక్చరర్లను నియమించండి



బీబీపేట: బీబీపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన జూనియర్ కళాశాలలో లెక్చరర్లను నియమించాలని కోరుతూ శనివారం మండల యువకులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇట్టి విషయమై కళాశాల సాధన సమితి సభ్యులు అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులతో పాటు సంబంధింత ఇంటర్మీడియట్ అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయిందినీ వాపోయారు. కార్యక్రమంలో బీబీపేట్ జూనియర్ కళాశాల సాధన సమితి నాయకులు డా. సంతోష్ గౌడ్, దేవునిపల్లి దేవరాజు, శివ, రాములు, హరికృష్ణ తదితరులు విజ్ఞప్తి చేశారు.

ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్



రామారెడ్డి : ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం రామారెడ్డిలో జరిగిన కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. రామారెడ్డి తాజా మాజీ సర్పంచ్ దండెబోయిన సంజీవ్ బీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలో బీబీపాటిల్ సమక్షంలో బీజేపీ చేరారు. కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారికి పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్, ఉపాధ్యక్షుడు మేదరి సందీప్ తదితరులున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరాలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణం గోదాం రోడ్డులోని స్పర్శ స్కీన్, ఈఎన్టీ, రాజీవ్పార్క్ ఎదురుగా ఉన్న లైఫ్ హాస్పిటల్లో ఆదివారం ఉదయం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు. చర్మ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు రూ. 50 తో ఎండోస్కోపీ, చెవి శుభ్రం, ల్యాబ్టెస్ట్ ఉచితంగా పొందవచ్చన్నారు. లైఫ్ ఆస్పత్రిలో నొప్పులు, కీళ్ల సమస్యలకు రూ.4,800 విలువైన వివిధ రకాల పరీక్షలు రూ. 100 కు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిఘా తగ్గి..అక్రమాలు పెరిగి..

- ఎన్నికల వేళ జోరుగా ఇసుక అక్రమ రవాణా
- విధుల్లో అధికారుల బిజీ
- ఇసుక ధరలు పెంచి అమ్మకాలు



బీబీపేట మండలం జనగామ, యడారంలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

దోమకొండ : అధికారులంతా ఎన్నికల్లో బిజీగా ఉండటంతో అక్రమార్కులు విజృంభిస్తున్నారు. కామారెడ్డి డివిజన్లో ఇసుక వ్యాపారం జోరుగా సాగుతుంది. జిల్లా సరిహద్దు ప్రాంతమైన బీబీపేట మండలం జనగామ, యడారం, మల్కాపూర్, తుజాల్పూర్ గ్రామాల నుంచి ఇసుకను రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్నారు. మానేర్ బ్యాక్ వాటర్ కూడవెళ్లి వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. గతంలో కంటే ధరలను పెంచి అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నట్లు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా దోమకొండ మండలం అంబారిపేట, కోనాపూర్, సంఘమేశ్వర్ గ్రామాల నుంచి కూడవెళ్లి వాగు ద్వారా ఇసుక అక్రమ రవాణా కొనుసాగుతోంది. పాల్వంచ మండలంలోని పాల్వంచ వాగు నుంచి అక్రమంగా ఇసుకను అర్ధరాత్రి వేళల్లో కామారెడ్డి చుట్టు పక్కల ప్రాంతాలకు తరలిస్తున్నారు. భవన నిర్మాణదారులు, సదరు కాంట్రాక్టర్లు వీరితో మాట్లాడుతుండగా, గతంలో కంటే అధిక ధరలకు అమ్ముతున్నట్లు తెలుస్తుంది. దీంతో మిగతా వారి పరిస్థితి ఎలా ఉన్న సామాన్యులు మాత్రం ఇసుక విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అడ్డగోలుగా ధరలు..

గతంలో ట్రాక్టర్కు రూ.3500 నుంచి రూ.4000 వరకు తీసుకున్నారు. కాని ప్రస్తుతం ట్రాక్టర్ ఇసుక రూ.5000 వేల నుంచి రూ.5500 వరకు విక్రయిస్తున్నట్లు తెలిసింది. వాగుల్లో నుంచి నాసిరకం ఇసుక కూడా అధిక ధరలకు అమ్ముతుండగా ఇంటి నిర్మాణాలు చేస్తున్నవారు నిర్మాణపనులకు కొంత విరామం ఇస్తున్నారు. కూలీల ద్వారా సదరు కూడవెళ్లివాగు, ఎడ్లకట్టవాగు, పాల్వంచవాగుతో పాటు స్థానికంగా ఉన్న చిన్నచిన్న వాగుల నుంచి కూడా ఇసుక అక్రమంగా రవాణా అవుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో చాలామంది సిరిసిల్లా, కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి లారీల ద్వారా వేబిల్లు ఉన్న ఇసుకను కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పోలీసు, రెవెన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణా నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని సామాన్యులు కోరుతున్నారు.

సమాచారం ఇవ్వాలి..



అక్రమంగా అర్ధరాత్రి ఇసుకను తరలిస్తే స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయాలి. రెవెన్యూ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేడయం నేరం అవుతుంది. అలాంటి ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి రెవెన్యూ వారికి అప్పగిస్తాం. లేదా మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగిస్తే ట్రాక్టర్పై కేసు నమోదు చేసి సీజ్ చేస్తారు. రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నాం. అక్ర మ ఇసుక రవాణా విషయంలో స్థానికులు పోలీసులకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం.

– గణేశ్, ఎస్సై, దోమకొండ

బీజేపీలో చేరికలు..



ఎంపీటీసీ కొరివి నీరజను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి

బీబీపేట: బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీబీపేట ఎంపీటీసీ 2 కొరివి నీరజ శనివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకున్నారు. మండలానికి చెందిన పలువురు బీజేపీ పార్టీలోకి చేరారు.కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రంజిత్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

కామారెడ్డి పట్టణంలో..

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు, నాయకులు శనివారం బీజేపీ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాలనీల్లో పోచారం పర్యటన



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని గౌలీగూడ, ఇస్లాంపూర, బీసీ కాలనీల్లో శనివారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్రెడ్డి పర్యటించారు. కాలనీవాసుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను విస్మరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జంగం గంగాధర్, గురువినయ్, వాహెబ్, నర్సన్న చారీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్తోనే దేశాభివృద్ధి



విఠల్ వాడి తండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



భాగిర్తిపల్లిలో ప్రచారం చేస్తున్న పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్రెడ్డి

జిల్లాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రాల్లో, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఉపాధి పనులు జరుగుతున్న స్థలాలకూ వెళ్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ వస్తేనే దేశం బాగుపడుతుందని పేర్కొంటున్నారు.



బోర్లంక్యాంపులో..



బాన్సువాడలో..

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



నిజాంసాగర్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



వెల్లుట్లలో..

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని ఆరేడ్, వెల్గనూర్, మంగ్లూర్ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వాల్ పోస్టర్లను ఇంటింటా అతికించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్కుమార్ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గైని విఠల్, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డి పరిధిలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. మండలంలోని వెల్లుట్ల, వెల్లుట్లపేట గ్రామాలలో ఇంటింటికి తిరుగుతు ప్రచారం చేశారు. మండల, పట్టణ అధ్యక్షులు జలందర్రెడ్డి, సతీష్ తదితరులున్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన



పెద్దకొడప్గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శనివారం టీఎస్ మార్క్ఫెడ్ స్టేట్ ప్రొక్యూర్మెంట్ మేనేజర్ చంద్రశేఖర్, మార్క్ఫెడ్ డీఎం రంజిత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో అయన మాట్లాడుతూ జొన్నలను చెన్ని తప్పకుండా చేయించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి సందీప్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు..



బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని సిరిసముందర్, బిచ్కుందలో శనివారం ఎంపీడీవో గోపాల్, కార్యదర్శి శ్రీనివాస్గౌడ్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి ఉదయం 6 గంటలకు పనులకు వెళ్లి ఉదయం పది గంటల వరకు ఇంటికి రావచ్చని కూలీలకు సూచించారు. కూలీలు పనులు చేస్తామని ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరి పనులు కల్పిస్తామని, కొలతల ప్రకారం ఒకొక్క కూలీలు ఒజుకు రూ.300 కూలీ చెల్లిస్తామన్నారు. మండలంలో కూలీల సంఖ్య తక్కువగా ఉంది కూలీల సంఖ్య పెంచాలని ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులకు సూచించారు.

జహీరాబాద్ సీటు కాంగ్రెస్దే..



జుక్కల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

నిజాంసాగర్(జుక్కల్): హస్తం గుర్తుకు ఓట్లు వేసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సహకరించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శనివారం జుక్కల్ మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లు కేంద్రంలో ఉన్న బీజేపీ అభివృద్ధిని విస్మరించిందన్నారు.

రెండు సార్లు బీబీ పాటిల్ను ఎంపీగా గెలిపిస్తే బిజినెస్ పాటిల్గా మారారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే జుక్కల్ నియోజకవర్గం తో పాటు జహీరాబాద్ పార్ల మెంట్ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు కాంగ్రెస్ నాయకులు అస్పత్వార్ వినోద్, అనితాసింగ్, రమేష్దేశాయ్, దాదరావ్ పటేల్ తదితరులు ఉన్నారు.

గాంధారి..

గాంధారి(ఎల్లారెడ్డి) : జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ శెట్కార్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజలను కోరారు. శనివారం మండలంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొని ప్రచారం చేశారు. ఆయా గ్రామాల కార్యకర్తలు బైక్లపై ర్యాలీగా వెళ్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. వండ్రికల్, గుర్జాల్, బ్రాహ్మణ్పల్లి, రాంలక్ష్మణ్ పల్లి, పోతంగల్ కలాన్, పోతంగల్ ఖుర్దు, రాంపూర్ గడ్డ తండా, మాతుసంగెం, పేట్సంగెం, సీతాయిపల్లి, మేడిపల్లి, సర్వాపూర్, గండివేట్, చెన్నాపూర్, ముదెల్లి, సర్వాపూర్, గౌరారం, వెంకటాపూర్, హేమ్లానాయక్ తండా, మొండి సడక్ తదితర గ్రామాల్లో పర్యటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో బీజేపీని గెలిపించాలి



బీబీపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేవీఆర్



తాడ్వాయిలో మాట్లాడుతున్న బాణాల లక్ష్మారెడ్డి

బీబీపేట : రానున్న ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఓటు వేసి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి తావివ్వకుండా కేవలం బీజేపీ పార్టీకి మద్దతుగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించిన మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అదే మాదిరిగా పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఉంచాలని ప్రతి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరవేర్చడంలో నేను ముందుంటానన్నారు. వర్షాకాలం సీజన్ ధాన్యం వచ్చేలోపు గ్రామాల్లో కల్లాల నిర్మాణం పూర్తి చేస్తానని ఈనెల 15 తర్వాత ప్రతిరోజు గ్రామాల పర్యటన చేస్తానని రైతుల సమస్యలను గుర్తించి వారి సమస్యలను తీరుస్తానని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రంజిత్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు పోసు శివ, నాయకులు లక్ష్మణ్, నక్క రవీందర్, దేవరాజ్ గౌడ్ , సంతోష్ గౌడ్ ప్రవీణ్, సురేష్, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు

తాడ్వాయిలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇన్చార్జి బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రోడ్డు షోలో పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్ మృదుస్వభావి, అందరిని కలుపుకుని పోయే గుణం ఉన్నవాడని, ప్రజలతో మమేకమై ఉన్న వ్యక్తి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆంజనేయులు, ఎమ్మెల్యే గంగారాం, రాష్ట్రకార్యవర్గ సభ్యుడు రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంతోశ్రెడ్డి, కన్వీనర్ లింగారావు, నాయకులు వెంకట్రావు, రవీందర్రావు తదితరులున్నారు.

పిట్లంలో..

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శనివారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ నాయకులు అశోక్రాజ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకు ఓటు వేసి ఎంపీగా బీబీ పాటిల్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు అభినయ్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వడ్ల శివ, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుందలో..

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో శనివారం బీజేపీ నాయకులు మల్లికార్జున్, పండరి జాదవ్ ఇంటింటికి తిరిగి కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీ గా బీబీ పాటిల్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిరాములు, ప్రకాశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో వేంకటేశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు సిద్దిరాంరెడ్డి, అరవిందురెడ్డి, వెంకటేశ్, గంగారాం,బాలకిషన్రావు,రాజాగౌడ్, వెంకట్రెడ్డి తదితరులున్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



నిజాంసాగర్(జుక్కల్) : మండల కేంద్రంలో శివారులోని రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆలయం వద్ద కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపాసకులు సంజీవ్రావ్శర్మ ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

నేడు బోనాల ప్రదర్శన



రేణుకా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం బోనాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని గౌడ సంఘం సభ్యులు లింగాగౌడ్, సత్యాగౌడ్ తెలిపారు.

బసవేశ్వర ఆలయంలో సప్తాహం ప్రారంభం



నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలంలోని బస్వాపూర్లో బసవేశ్వర ఆలయ వార్సికోత్సవ సప్తాహం శనివారం నుంచి ఏడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ రవిపటేల్ తెలిపారు. పండరీపూర్ వార్కర్ల కీర్తనలు, ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.

సంక్షిప్తం

మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎల్లారెడ్డిలో శనివారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురెందర్ను కలిశారు. మర్యాదపూర్వకంగా కలసి మాట్లాడారు. వైస్ఎంపీపీ నర్సింలు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్రెడ్డి, మాజీ వీడీసీ చైర్మన్ సాయిరెడ్డి, స్వామి, రాములు, సుధాకర్ కలిసిన వారిలో ఉన్నారు.

నియామకం

మద్నూర్(జుక్కల్) : కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కోఆర్డినేటర్గా మద్నూర్కు చెందిన సాయి పటేల్ నియామకమయ్యారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నూతనంగా నియమకమైన సాయిపటేల్ను శాలువాతో సన్మానించారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

దోమకొండ : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని వారు ప్రచారంతో ఓటర్లను కోరారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు కూడా కలిశారు. పార్టీ మండల అధ్యక్షుడు మధుసూధన్రావ్, ఎంపీపీ కానుగంటి శారద, నాయకులు బొమ్మెర శ్రీనివాస్, కిషన్రెడ్డి తదితరులున్నారు.

బీఆర్ఎస్లో చేరికలు..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని దేమికలాన్, నందివాడ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రెడ్డి, యూత్ అధ్యక్షుడు అఖిల్రావు, ఎంపీపీ రవి తదితరులున్నారు.

కాంగ్రెస్లో..

కామారెడ్డి టౌన్ : బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ఆయా మండలాల నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ సమక్షంలో కామారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కాపూర్ లక్ష్మారెడ్డి, ముత్యంపేట్ గౌడ సంఘం, రెడ్డిపేట్ ముదిరాజ్ సంఘం సభ్యులు పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి



మద్నూర్(జుక్కల్) : పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వించాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ గోపాల్జీ తివారి ఐఏఎస్ సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన తీరును అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు ముజీబ్, వేణు, హిమా బిందూ, రేణుక, సురేష్, భిక్షపతి, క్రాంతికుమార్, నాయబ్ తహసీల్దార్లు భరత్, నవీన్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఆర్ఐ శంకర్, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.